సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

బుధవారం 19 మార్చి
2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


## ఎండల తీవ్రత దృష్ట్యా హెల్ప్ లైన్ డెస్క్ ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ మార్చ్ 18,**

**సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్‌లో ఎండలు ఇప్పుడే తీవ్ర మొత్తంలో ఉన్నాయని ప్రజలేవ్వరు కూడా అవసరమైతేనే బయటకి వెళ్లాలని కలెక్టర్ కోరారు .మంగళవారం ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సౌకర్యర్థం హెల్ప్ లైన్ డెస్క్ ఏర్పాటు చేసారు 7670904306 సెల్ నెంబర్‌ని అందుబాటులో ఉంచారు ఏదైనా సమాచారం కోసం ఈ నెంబర్‌ని సంప్రదించాలని కోరారు.

### ఉపాధిహామీ పనులను

## త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ.ఈ.లు, ఎ. ఈ.ఈ.లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు, ఇందులో సి.సి. రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహరీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు. కాగా ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి



చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయ్సరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్. ఆర్. ఎస్. రాయితీపై

### ప్రజలకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్.ఆర్.ఎస్. -2020 పథకంలో



రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బురుగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ తో కలిసి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు చేసుకొని క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందని, 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన ఇంటి నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తప్పనిసరిగా ఎల్.ఆర్.ఎస్. చెల్లించవలసి ఉంటుందని, తద్వారా బ్యాంకు రుణ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో 78 మంది దరఖాస్తుదారులకు గాను 3 మంది మాత్రమే ఆన్ లైన్ ద్వారా చెల్లించారని, ఈనెల 31వ తేదీలోగా రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణను పరిశీలించారు. మొక్కల పెంపకంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని, విత్తన అభివృద్ధి, మొక్కల పెంపకం అంశాలలో శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. విత్తనాలు నాటుతున్న భూమి వివరాలు తెలుసుకొని ప్రతిరోజు సకాలంలో నీటిని అందించాలని తెలిపారు. నర్సరీలో నాటిన విత్తనాలు మొలకెత్తక పోవడంపై 2 రోజులలో నివేదిక అందించాలని ఎ. పి. ఎం. ను ఆదేశించారు. మొక్కలు నాటేందుకు మరో 2 నెలల గడువు ఉన్నందున నర్సరీలలో విత్తనాలు త్వరగా మొలకెత్తేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొక్కల పెంపకంపై అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మౌనిక, ఈ.జి.ఎస్. ఎ.పి.ఎం. చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


### పదవ తరగతి పరీక్షలను

## పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్



అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

### వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా

## ముందస్తు చర్యలు చేపట్టాలి

### ..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ త్రాగు నీటిని అందించాలన్నారు. బస్టాండులు , ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు బావులకు మరమ్మత్తులు చేయాలన్నారు. త్రాగు నీటి వృదాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట త్రాగు నీటి పైపులకు మరమ్మత్తులు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగివున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు సరిపడినన్ని ఉపాధి హామీ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైనచోట ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు.అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల పరిధిల్లోని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ఆదాయ, కుల, నివాస, తదితర పౌరసేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ వెంట వెంటనే పూర్తిచేయాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పలు పౌరసేవల ధ్రువీకరణ పత్రాల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జెడ్పి సిఈఓ గోవింద్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకుగాను 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు ను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచి, పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగానిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్,మార్చి 18, సూర్య మేజర్ న్యూస్ :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈ నెల 31వ తేదీలోగా పునాది పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రావణ పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 31 వ తేదీలోగా పునాది స్థాయి పనులు పూర్తి చేసే విధంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ. ఈ. ను ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాహుల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గుస్సాడి సంప్రదాయానికి

# గిన్నిస్ బుక్‌లో స్థానం


### సంపాదించడం గర్వకారణం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసి, గిరిజన సంప్రదాయమైన గుస్సాడీ లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు వన్నె తేవడమే కాకుండా గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని తిర్యాణి మండలం దంతన్ పల్లి గ్రామానికి చెందిన భీమయ్య కోలం గుస్సాడీ బృందానికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా దేశ రాజధాని ఢిల్లీలో 5 వేల మంది కళాకారులతో నిర్వహించిన గుస్సాడీ ప్రదర్శనలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జయతి జయమమ భారత్ గుస్సాడీ కార్యక్రమంలో దంతన్ పల్లి పి. వి. టి. జి. కోలం గుస్సాడీ బృందం అందించిన ప్రదర్శనతో రికార్డ్ సృష్టించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం సంపాదించడం గర్వంగా ఉందని అన్నారు. గిరిజన ఆచారాలను, సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. గిరిజన యువత సంస్కృతి, విద్య, క్రీడా రంగాలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం గుస్సాడీ బృంద సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన సంఘాల నాయకులు సిడాం అర్జు, ఆత్రం గంగారం, మడావి భీమ్రావు, కుర్సింగ మూతిరామ్, ఆత్రం సంతోష్, చాహకటి దసరా తదితరులు పాల్గొన్నారు.





### ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలి

### ... ఆర్డీవో లోకేశ్వరరావు

**ఆసిఫాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీలు ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణల లో భాగంగా ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా పేర్ల నమోదు, పేరు సవరణ ,మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6,7,8 లను సమర్పించాలన్నారు. ఓటరు జాబితా చిరునామా మార్పు కొరకు ఫారం 8 ని సమర్పించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా సవరణలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు.అర్హత గల ఓటర్లు అందరూ ఒకే ప్రాంతంలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సోన్ నూతన సిఐ గా

### బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్ రెడ్డి

**సోన్, మార్చి 18 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ నూతన సిఐ గా గోవర్ధన్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నిజామాబాద్ నుండి బదిలీపై సోన్ కు వచ్చారు. ఇక్కడ సి ఐ గా బాధ్యతలు నిర్వహించిన నవీన్ కుమార్ హైదరాబాదుకు బదిలీ పై వెళ్లారు.ఈ సందర్భంగా నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్ రెడ్డికి ఎస్సై గోపి, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.




### ఎల్.ఆర్.ఎస్. రుసుము వసూలు

# ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

లే-అవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్.-2020 పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండలంలో పర్యటించి భూమి క్రమబద్ధీకరణ పథకంలో చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. రుసుము వసూలను వేగవంతం చేయాలని, చెల్లింపు ప్రక్రియలు జాప్యం జరగకుండా పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని శనివారం మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ సందర్శకులకు సౌకర్యంగా ఉండేలా సానిటరీ కాంప్లెక్స్ పనుల నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని, మార్కెట్ కు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, పి.టి.ఎస్. కార్యదర్శి తిరుపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కళాజాత బృందం చే అవగాహన సదస్సు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో నాబర్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమంలో మంగళవారం రోజున మండలంలోని కన్నెపల్లి,గోయగాం, గ్రామాలలో శ్రీనిధి ప్రత్యేక డిపాజిట్



పై కళాజాత బృందంచే ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ రవి కిరణ్ మాట్లాడుతూ జిల్లా సహకార బ్యాంకులో ఇప్పుడు రైతులకు అనేక విధాలలోను సౌకర్యాలతో పాటు పొదుపు కార్యకలాపాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మండల రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా సహకార బ్యాంక్ తిర్యానీ బ్రాంచ్‌లో శ్రీనిధి ప్రత్యేక డిపాజిట్ పథకం ప్రారంభమైందని ఇందులో డిపాజిట్ చేసినవారి డబ్బు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంరావుత్ రావు, మాజీ సర్పంచ్ మమతా మొగిళి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హేమంత్, కళా జాత బృంద నాయకులు వై రమేష్, పిఏసిఎస్ కార్యాలయ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది గ్రామ పటేళ్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల



కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కె కాలనీలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రోజా సందర్భంగా ఖర్జూర తినిపించి విందులో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్కె ముబారక్ (వార్డు నం 7 మాజీ కౌన్సిలర్), ఎండి ఇర్ఫాన్, మక్కా మసీదు ఇమామ్ సాహెబ్, మౌజన్, సదర్ , నాయబ్, సదర్ మరియు ఆల్ కమిటీ,అట్టు తల్వార్,ఎస్కె ఫరూక్, ఖైయుమ్ రాజా,ఫయాజ్ షామా, జలీల్, అజీమ్, ముర్తుజా(మాజీ కౌన్సిలర్),ఫిరోజ్, మహమ్మద్ ఫౌజాన్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ పాఠశాలలో

## ఘనంగా వార్శికోత్సవా వేడుకలు



**పెంచికల్పేట్,మార్చి18,సూర్య మేజర్ న్యూస్ :**


పెంచికల్పేట్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం వారిసికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎం ఈ ఓ రమేష్ బాబు, మరియు ఎంపీడీఓ, ఆల్బర్ట్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేసారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించి డాన్స్, పాటలతో,ఆనందింప చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, స్థానిక నాయకులు, పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, యాదగిరి, లక్ష్మి, భారతి విద్యార్థులు పాల్గొన్నారు.



## కొత్తూరు పల్లె పోచమ్మ ఆలయ నిర్మాణానికి 20వేల విరాళం

**జన్నారం, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కొత్తూరుపల్లిలో నిర్మించనున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి రాఘవేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల విరాళాన్ని మంగళవారం రాఘవేంద్ర ఫౌండేషన్ చైర్మన్ మరియు తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ మునుముందు రోజుల్లో సైతం ఆలయ అభివృద్ధికి మరింత సహాయం అందజేస్తానని తెలిపారు. కలిసికట్టుగా త్వరితగతిన ఆలయాన్ని నిర్మించాలని కోరారు. పోచమ్మ ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు ఒక తాటిపైకి రావడం చాలా సంతోషకరమన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**కడెం,మార్చి18, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను కడెం మండల పోలీసులు మంగళ వారం రోజున ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ ముట్టడి అనే కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులను



ముందస్తుగా అరెస్టు చేశారన్నారు. అక్రమ అరెస్టు లు చేయడం సరికాదన్నారు. అరెస్టు అయిన వారిలో కడెం మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కమ్మల స్వామి , బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కల్వకుంట్ల నరేష్, చిట్యాల రవి, షేక్ అతిక్, పందిరి సుధన్ వున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**బెల్లంపల్లి, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బిల్లులను సోమవారం శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఒక బిల్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి మరో బిల్లు ఆమోదం పొందాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేరువేరు బిల్లులను పెట్టిందని జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గింది, ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ఈ దేశంలో అన్ని రకాల అన్యాయాలకు గురైన బీసీ సోదరులకు రిజర్వేషన్ల కోసం విద్యా, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా ఉపాధి రాజకీయ రిజర్వేషన్లకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుంది అని ముందే గుర్తించి వేరువేరు బిల్లులు పెట్టాల్సిందే అని డిమాండ్ చేసినది కేవలం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మాత్రమే అని గుర్తు చేశారు. మండల్ కమిషన్ రిపోర్టును తొక్కి పెట్టింది మొదలు కులగణనన విషయంలో కూడ కాంగ్రెస్ బీజేపీలు ఇద్దరు బీసీలకు



అన్యాయం చెయ్యాలని చూసారని అన్నారు. బీసీ సంఘాలు, తెలంగాణ జాగృతి వంటి సంస్థల ఒత్తిడి ఉద్యమంతోనే బీసీ రిజర్వేషన్లు కొలిక్కి వచ్చాయని వారు అన్నారు. బీసీల కోసం బీసీలు మాత్రమే మాట్లాడాలనే కొందరి వాదన బీసీల గొంతును బలహీనపరచాలనే కుట్ర మాత్రమే అని ఆయన అన్నారు. బాధితుల పక్షాన అణగారిన వర్గాల పక్షాన జాగృతి నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు . సంపూర్ణంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తెలంగాణ జాగృతి బీసీలకు అండదండగా ఉంటుందని తెలిపారు. బిల్లులు పాస్ అవుతున్న ఈ కీలక దశలో కేంద్రం మీద ఒత్తిడి పెంచేందుకు బీసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోకుండా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బిసి సోదరుల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు ఈట రాకేష్, నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరి మౌనిక్, జాగృతి నాయకులు నల్ల సాయికృష్ణ రెడ్డి,రెడ్డవేణ శ్రీనాథ్,ముక్క సాయికుమార్, ఇందురి సాయి,బండారి రేవంత్,సుమంత్, మహంతి,సల్మాన్, వెంకట్, ప్రవీణ్, గుర్రాల సాయి తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం స్టోరేజ్ చేసిన

## వ్యక్తి పై కేసు నమోదు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

రేషన్ బియ్యం స్టోరేజ్ చేసిన వ్యక్తి పై మంగళవారం రోజున పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలపిన వివరాలు ప్రకారం ఇంద్ర నగర్, ఖానాపూర్ టౌన్‌కు చెందిన కడమంచి లక్ష్మణ్ అనుసతను అమాయక ప్రజల నుండి తక్కువ ధరకు సుమారు 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఇట్టి బియ్యాన్ని ఖానాపూర్ పట్టణం ఇంద్ర నగర్‌లోని అతని ఇంటి వెనుకల ప్రహరీ గోడ వద్ద నిల్వ చేసి అధిక ధరకు అమ్ముటకు సిద్ధంగా ఉంచినాడు అని పోలీసులు తెలిపారు. ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇట్టి సుమారు 10 క్వింటాళ్ల పిడిఎస్



బియ్యాన్ని స్వాధీన పరచుకొని కడమంచి లక్ష్మణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై గైక్వాడ్ రాహుల్ తెలిపారు.

# త్రాగునీటి సమస్య రాకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని , మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పటిష్ఠం చేయాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలి,బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలని,నీటి వనరులను గుర్తించాలని పలు సూచనలు సలహాలు చేశారు.అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరాను పటిష్ఠంగా చేయాలి,నీటి సరఫరాలో గల లోపాలను సరిచేయాలి లీకేజీలు, మరమ్మతులు నీటి పైపుల లీకేజీలను వెంటనే సరిచేయాలి,బోర్లు,పంపుల మరమ్మతులు చేయాలి స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించడం ప్రజలకు నీటిని సంరక్షించే అవసరం గురించి అవగాహన కల్పించాలని, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర సమయాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని, బోర్లు, పంపుల మరమ్మతులు జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అదిలాబాద్ రూరల్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ, బజార్హత్నూరులలోని క్రిటికల్ హాబిటేశన్ లలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పంప్ హౌస్, బోర్ వెల్స్, బావులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజీలను వెంటవెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశం లో రక్షణ కల్పించేందుకు ఉపాధి పథకంలో



వాటర్ బెల్ విధానాన్ని అమలుచేయాలని, పనులకు హాజరయ్యే కూలీలకు గంటకోసారి నీళ్ళు త్రాగేలా పని ప్రదేశంలో ఏర్పాట్లు చేయాలని,నీడనిచ్చే షెడ్లు, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్, సరైన మందుల కిట్ అందుబాటులో ఉండాలని ,వేసవి కాలం వెళ్ళేంతవరకు ఈ నాలుగు నెలలు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ, డి పి ఓ, డి ఎల్ పి ఓ, జె డి ఏ, డి ఓ, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, భూగర్భ జలశాఖ, మొదలైనా వారు పాల్గొన్నారు.

# రైతులకు రైతు నేస్తంపై అవగాహన

**జన్నారం, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ రైతు వేదికలో మంగళవారం రైతులకు రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ హరికాంత్ అవగాహన కల్పించారు. వేసవిలో పంట పొలాల్లో దుక్కి దున్నడంతో పాటు మామిడి తోటలో యాజమాన్య పద్ధతుల పై కలిగే ప్రయోజనాలపై డాక్టర్ హరికాంత్ అలాగే సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



వ్యవసాయ అధికారి కల్పన, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి సంగీత, వ్యవసాయ విస్తరణా అధికారులు అక్రమ్, సంధ్య, దివ్య, లవన్, సాయి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాసమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండ్రాల రవి ఏకగ్రీవ ఎన్నిక

**బెల్లంపల్లి, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ఎరుకల ప్రజాసమితి మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన ఉండ్రాల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో రవిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు



సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్యలు మంగళవారం ప్రకటించారు. సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేసేందుకు యువ నాయకత్వాన్ని పలు కమిటీల్లో నియమిస్తున్నట్లు వారు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో తెలంగాణ ఎరుకల ప్రజాసమితిని బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీతో కలిసి సంఘం నాయకులు,కార్యకర్తలను కలుపుకొని హక్కుల సాధన కోసం పోరాడుతామని రవి ఈ సందర్భంగా తెలిపారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయండి

## - జిల్లా కలెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బోథ్, మార్చ్18,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కోరింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని ప్రస్తుతం వస్తున్న నీరు మానవ అవసరాలకు, పెంపుడు జంతువులకు సరిపోవటం లేదని, గ్రామాలకు దగ్గర అందుబాటులో ఉన్న రైతుల పొలాలలో నుంచి నీటిని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరడం



జరిగింది. ఎత్తైనా ప్రాంతాల్లో నీటి నిల్వలు పెంచడానికి చెక్ డాంలను కుంటలను ఏర్పాటు చేయాలని అన్ని అనుమతులు వచ్చే విధంగా పంచాయతీరాజ్ ఫారెస్ట్ రెవెన్యూ అధికారులను ఆదేశించాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి కంపానిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందిస్తూ అక్కడే ఉన్న మిషన్ భగీరథ అధికారులను, మండల ఎంపీడీవో లను తక్షణమే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ని కలిసిన వారిలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఇచ్చోడా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమురం సత్యవతి కోటేశ్వర్, అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, షేక్ అబుద్, జ్యోతిరాం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు గా ఆరే సత్యం

**జన్నారం, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం-తెలంగాణ గల్ఫ్ కార్మిక సంక్షేమల సమితి మంచిర్యాల



జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. ఐదుగురు సీనియర్ కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు ఆరే సత్యం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చింతగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నుండి ఉపాధ్యక్షులు ఎన్నుకున్నందుకు కోరు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గల్ఫ్ కార్మికుల సేవే లక్ష్యంగా సౌదీ అరేబియాలో 20 సంవత్సరాలు పనిచేశామని తెలిపారు. గల్ఫ్ కార్మికుల కోసం ఇప్పటివరకు గత ప్రభుత్వాలతో ఎన్నో పోరాటాలు చేశామని అన్నారు. ఇకముందు కూడా కమిటీకి సహకరిస్తూ అన్ని విధాలుగా గల్ఫ్ కార్మికుల తరపున పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## రక్తదానం చేసిన ముధోల్ వాసి

**ముధోల్: 19 మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన సతీష్ (మీ సేవ యజమాని) రక్తదానం చేసి ఆప దలో ఉన్న మహిళను ఆదుకుని సేవా దృక్పథాన్ని చాటాడు. ముధోల్ మం డలంలోని కారేగాం గ్రామానికి చెందిన నర్సవ్వ ప్రమాదవశాత్తు పడి చేయి విరగడంతో కుటుంబీకులు నిర్మల్ ఆసు పత్రి తరలించారు.అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించారు. దీంతో ఈ విషయాన్ని సతీష్‌కు స్నేహితులు తెలియజేయడంతో స్పందించిన సతీష్ రక్తదానం చేసి మానవ త్వాన్ని చాటుకున్నారు.వెంటనే స్పందించి రక్తదానం చేసినందుకు డాక్టర్లు, రక్తనిధి సభ్యులు సైతం ధన్యవాదాలతో అభినందనలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప దలో ఉన్నవారికి రక్తదానం ఎంతో గొప్ప విషయమని ప్రతి ఒక్కరు రక్తదా నం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




### ప్రభుత్వం ఆశ వర్కర్లకు

# ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశ పెడుతున్న బడ్జెట్లో ఆశ వర్కర్లకు ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం ఉదయం స్థానిక తాసిల్దార్ సూర్యప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెడుతున్న బడ్జెట్లో ఆశ వర్కర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. పనిచేసిన చాలిచాలని వేతనాలతో పస్తులు ఉండి కాలం వెళ్ళదీస్తున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు తమ కనేక హామీలు ఇచ్చిందని ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేతన సవరణ చేసి హామీలను నిలబెట్టుకోవాలని ఆశ వర్కర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బద్రు బాయి, అనసూర్య, హేమలత, మారుబాయి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బీఅర్ఎస్ పార్టీ

**- అక్రమ కేసులకు భయపడేది లేదు**
**- ఖానాపూర్ బిఆర్ఎస్ నాయకులు**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని భూక్యా జాన్సన్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బీఅర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పత్రిక సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట నియంత పాలన చేస్తుందని అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అప్రజాస్వామీక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకుల పైన బలవంతపు అక్రమ కేసులు బనాయించడం వారి నియంత పాలనకు నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై కూడా పోలీసులు కేసు నమోదు చేయాలని , లేకపోతే వారిపై కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ , కేటీఆర్ సారధ్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ వారి వెంటపడుతూనే ఉంటామని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బీఅర్ఎస్ పార్టీ అని సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర బిఆర్ఎస్ పార్టి నాయకులదని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనయించడం మానుకొని, ప్రజా సమస్యలపై నియోజకవర్గ అభివృద్ధికై ప్రజా సంక్షేమంకై పాటుపడాలని హితబోధ చేశారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజ గంగన్న, రాము నాయక్, గజేందర్, కొక్కుల ప్రదీప్, తోట సుమిత్, గౌరీకర్ రాజు, సుమన్, చింటూ, తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# త్రాగునీటిలో చెత్తచెదారం

**- దుర్గంధం వెదజల్లుతున్న వైనం**
**- పట్టించుకోని అధికారులు**


**వేమనపల్లి ,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని పలు వార్డులకు సరఫరా చేసే త్రాగునీటీ పైపు లైన్ మెయిన్ హోల్‌లో చెత్తాచెదారం పోరుకు పోయి దుర్గండం వెదజల్లుతున్న ప్వతికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండల వాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణులకు సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రజాప్రతినిధులు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాక పోవడంతో దుర్వాసనతో కూడిన నీటి సరఫరా జరుగుతుందని అదే నీటిని తాగడం మూలంగా గ్రామీణులు అనారోగ్యం బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణులకు సురక్షితమైన తాగునీరుగా అందించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం మూలంగా తాగునీటి సరఫరా చేసే పైపు లైన్లలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం మీద వెళ్తున్నప్పటికీ వాటిని శుభ్రం చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం మూలంగా గ్రామీణలు తరచూ అనారోగ్యమ్ బారిన పడవలసి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ సరఫరా చేసే త్రాగునీటికి బిల్లులు వసూలు చేసే అధికారులు సురక్షితమైన తాగునీరు అందించాల్సింది పోయి పట్టించుకోకపోవడం పలు విమర్శలకు భావిస్తుంది అధికారులు బిరుల వాసులపై చూపెట్టిన శ్రద్ధ గ్రామీణుల ఆరోగ్యంపై చూపించడం లేదని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి తరచూ శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యదర్శి

గ్రామీణ ఒక సరఫరా చేసే త్రాగునీటి పైప్లైన్ లో చెత్తాచెదారం పేరుకుపోయి నీటి సరఫరా సమయంలో దుర్వాసనతో కూడిన నీరు వస్తుందని ఇదే విషయమై గ్రామ కార్యదర్శిని వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన తీవ్ర అసహ్దన్నికి గురై దురుసుగా ప్రవర్తించాడు. త్రాగునీటి సరఫరా చేసే మాన్ హోల్ నిండుక పోయి అద్వానంగా ఉంటదా అని ప్రశ్నించగా ఏం చేసుకుంటారు ఏం రాసుకుంటారు రాసుకోండి అని వేమనపల్లి కార్యదర్శి దురుసుగా ప్రవర్తించారు. ప్రజలకు సరఫరా చేసే త్రాగే నీటిలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించి ప్రజలు రోగాల బారిన పడటానికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు చేపట్టి ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని మండల వాసులు కోరుతున్నారు.





**ఆసుపత్రి వైద్యం కొరకు జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో**

# ఆర్థిక సహాయం

**బెల్లంపల్లి, మార్చి 18,సూర్య మేజర్ న్యూస్:**



జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన కుదిరే సరిత వైద్యం కొరకు వారి కుటుంబ సభ్యులకు 27వేల రూపాయల చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన కుదిరే సరిత మెదడు వాపు వ్యాధితో బాధ పడుతూ హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతూ చికిత్స కొరకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఇద్దరు దంపతులు ప్రయివేటు ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తూ ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారని, సభ్యుల ద్వారా తెలుసుకుని దాతలు, సభ్యులు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహాయంతో విరాళాలు సేకరించి 27వేల చెక్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఆర్థిక సహాయం కొరకు సహాయం అందించి ఒక కుటుంబానికి అండగా నిలిచిన దాతలు ప్రతి ఒక్కరికి జనహిత సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలజీ,సాంబారి నర్సయ్య, కందుల రాజన్న, సింగతి తిరుమల్, పూదరి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం మహిళలు శక్తి అభియాన్ ఇందిరా ఫెలోషిప్ లో చేరాలి

**జైనూర్ మార్చ్ 19 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ (యు) గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు. కొమరం భీమ్ జిల్లా సిర్పూర్ (యు) మండలం బూర్నూర్ (బి) గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మారుమూల గ్రామాల్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే మురుగునీరు కాలువలు, సిసి రోడ్ల నిర్మాణాలకు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలు వారి హక్కుల కోసం పోరాడటానికి ఒక వేదిక ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ శక్తి అభియాన్ ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించారాని అన్నారు.దేశవ్యాప్తంగా లింగ న్యాయం కోసం శక్తి అభియాన్ ఒక శక్తివంతమైన శక్తిగా మారే అవకాశం ఉందని సుగుణక్క తెలిపారు.కాంగ్రెస్ “శక్తి అభియాన్” ఉద్యమంలో మహిళలందరూ పాల్గొని మహిళా సాధికారత కోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందోర్ గణపత్, దత్తు, ధర్మ రావ్, సంజీవ్, గ్రామపటేల్ కనక చిన్ను, తదితరులు పాల్గొన్నారు.



**వాసవి క్లబ్ సేవలు**

# అభినందనీయం

**- తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు.**

**తాండూరు, మార్చి 18 సూర్య మేజర్ న్యూస్:**

వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం తాండూరు మండలం నర్సాపూర్ గిరిజన గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఉచిత నేత్ర వైద్య శిబిరం అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం పదిమందికి ఒక్కొక్కరికి 1వేయి రూపాయలు, ఉచిత డయాబెటిక్ గుర్తింపు శిబిరం, మానసిక వికలాంగులకు చేయూత, పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ, అన్ని రకాల ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం వాసవియన్ జిల్లా 107 కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఎరుకుల రామకృష్ణ హాజరైనారు. ముందుగా కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి రక్త పరీక్షలు నేత్ర పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం పల్సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి జగదీష్, కంటి పరీక్ష నిపుణులు డాక్టర్ అంజయ్య, డయాబెటిస్ పరీక్షల ల్యాబ్ టెక్నీషియన్ పీ సంతోష్, తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మధుసూదన్, కార్యదర్శి మని కృష్ణ, కోశాధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు

**- ఆన్‌లైన్ బెట్టింగ్,గేమింగ్‌కి అలవాటు పడ్తున్న యువత - సోషల్ మీడియా వేదికగా మోసపూరిత యాప్స్ లను ప్రోత్సహిస్తున్న మోసగాళ్లు - బెట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు - జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**కొమరంభీం ప్రతినిధి. సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన , ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ అన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది. ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాల బారిన పడుతున్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.




ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన , ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది. ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఈ ఎస్ ఐ.హాస్పిటల్ ను తరలించవద్దు

### - కార్మికుల సంఘాల డిమాండ్

**కాగజ్‌నగర్ ,సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదరణ లేక శిథిలావస్థకు చేరుకున్న హాస్పిటల్ బిల్డింగ్స్‌ను కూలగొట్టి కొత్త బిల్డింగ్స్ నిర్మించి కాగజ్నగర్‌లోనే ఈఎస్ఐ హాస్పిటల్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఈఎస్ఐ హాస్పిటల్ సూపర్నెంట్‌కు కార్మిక సంఘాల నాయకులు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ బిల్డింగుల రిపేర్ పేరుతో హాస్పటల్‌నే ఇతర ప్రాంతాలకు తరలించుటకు చేసే ప్రయత్నం నిలుపుదల చేయాలని అన్నారు.రెండు డిస్పెన్సరీలు,అన్ని రకాల రోగాలు నయం చేసే స్పెషలిస్టు డాక్టర్లు, 25 ఎకరాలకు పైగా విశాలమైన భూ విస్తీర్ణంలో 62 పడకలతో 1969లో నిర్మితమైన ఈఎస్ఐ హాస్పిటల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదరణ కరువై నాడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు నైపుణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, కళకళలాడిన హాస్పిటల్ నేడు కళావిహీనమై శిథిలావస్థకు చేరుకుందని,రోగులు అడ్మిట్ కావడానికే భయపడుతున్న పరిస్థితులుల్లో, సరియైన వసతులు లేక డాక్టర్లు కూడా స్థానికంగా ఉండటానికిని ఇష్టపడటం లేదు.ఉన్న ఒకానొక డాక్టర్ జగన్ అటు సూపరిన్ టెండ్‌గా ఇటు డాక్టర్‌గా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై నాచారం నుండి వస్తు పోతూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్న ఒకానొక అంబులెన్స్ కూడా మూల పడేశారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ కూడా లేదు.గతంలో సర్ సిల్క్ ఫ్యాక్టరీ, పేపర్ మిల్లు రెండు ఫ్యాక్టరీలు నడిచేవి, సర్ సిల్క్ ఫ్యాక్టరీ శాశ్వతంగా మూసివేతకు గురైంది. పేపర్ మిల్లు ఫ్యాక్టరీ కూడా మధ్యలో నాలుగు సంవత్సరాలు ఉత్పత్తి నిలిచివేయబడింది, 2018 నుండి రెగ్యులర్‌గా బాగానే నడుస్తుంది.ప్రస్తుతం 19 వేలకు పైగా ఈఎస్ఐ కార్డులు ఉన్నట్లు తెలుస్తుంది. కాగజ్నగర్ చుట్టుపక్కల ఇతర రంగాల కార్మికులు, ప్రభుత్వ రంగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ కార్మికులు బాగానే ఉన్నారు స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, ఎమ్మెల్సీదండే విఠల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఒత్తిడి తీసుకోవచ్చు హాస్పిటల్లో కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. లేనియెడల కార్మికులచే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయవలసి వస్తుందని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేస్తున్నాం. త్వరలో హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ను, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని, జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండాలు ఇస్తామని, సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులతో హాస్పిటల్ రక్షణకు వివిధ పద్ధతుల్లో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఐ ఎన్ టి సి ట్రేడ్ యూనియన్ నాయకులు కలికోట రమణయ్య, బిఎంఎస్ యూనియన్ నాయకులు సి.వెంకటేష్, రాజన్న, సిర్పూర్ పేపర్ మిల్ ఎంప్లాయిస్ యూనియన్ బి ఆర్ ఎస్ అంబాల ఓదెలు, రాగులయ్య, ప్రొటెక్షన్ యూనియన్ ఏఐటి యూ సి నాయకులు ఏకే సింగు, సుభాష్, సునీల్ సింగ్,

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**లక్షెట్టిపేట, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కొత్త శ్యామల అనే మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన ఘటన ఈ నెల 16న చోటు చేసుకోగా పోలీసులు 2 రోజుల్లో కేసును ఛేదించారు. నిందితురాలు సముద్రాల వసంతను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ అల్లం నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఎదురు ఇంట్లో ఉండే నిందితురాలు వసంత పథకం ప్రకారం శ్యామల మెడలోని సుమారు 3తులాల బంగారు పుస్తెల తాడు లాక్కొని పరార్ అయ్యిందన్నారు. బాధితురాలు శ్యామల పిర్యాదు మేరకు పారిపోయిన మహిళను అదుపులోకి తీసుకొని గొలుసు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## సామాజిక సేవలో కోర్వ నవీన్ రామ క్రిష్ణ రెడ్డి ట్రస్ట్

**సారంగాపూర్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరీక్ష ప్యాడ్స్ పెన్నులు, డీక్షణరీ అందజేసరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్వ నవీన్ రెడ్డి సోమవారం ధని, ఆలూరు, చించొలి బి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 21 వ తేదీ నుండి జరుగుతున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అందజేసరు.కోర్వ నవీన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు పాఠశాలలకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద రెడ్డి, రమేష్, కరుణ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య స్వర్ణ ప్రాజెక్టు మాజీ చైర్మన్ ఓలత్రి నారాయణ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ సదా ప్రశాంత్ సాక్ పెల్లి సురేందర్ షేక్ షాపి లింగారెడ్డి చిన్నయ్య సాయన్న రాజేందర్ షేక్ అహమ్మద్ నగేష్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆనందోత్సాహాల నడుమ అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**నిర్మల్ ,మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలని మరియు విజయానికి కావలసిన వనరులను కల్పించి వారిని సమాజంలో










ముందంజలో నిలపవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక దివ్య గార్డెన్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని రకాల చేయూతనిస్తారని,ఆ చేయూతను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకున్నట్లయితే విజయం పరంపరను అనుభవిస్తారని, అత్యుత్తమ స్థానాలలో స్థిరపడేందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతోపాటు కావలసినటువంటి వనరులను సైతం సమకూర్చి వారికి అందించి అగ్రగామిగా నిలుపుతూ ఉండడం చాలా హర్షదాయకమని చెప్పారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాలు చాలా గొప్ప గొప్పవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.విద్యార్థులు వార్షిక ప్రణాళికలో రూపొందించినటువంటి విషయాలను తప్పనిసరిగా నేర్చుకొని విషయాలలో పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళిక భాగంగా విద్యార్థులు నిర్వహించినటువంటి వివిధ ప్రతిభ పాటవ పోటీలలో మరియు పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నాటికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చేయూత నందించిన ఆర్య వైశ్యులు.

**కాగ జ్ నగర్ సూర్య మేజర్ న్యూస్.**

ఆర్యవైశ్య మహాసభ కొమురంభీం విద్యా కమిటీ తరపున కాగజ్ నగర్ మండలంలోని బట్టుపల్లి హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు మరియు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.తమ స్కూల్లో అందేవెల్లి నుంచి వచ్చుచున్న ఇద్దరు విద్యార్థినిలు స్కూలుకు సమయానికి రాకపోవడం, బస్సు సౌకర్యం లేకపోవడం,తల్లిదండ్రులకు సైకిల్ కొనే స్తోమత లేకపోవడం గమనించిన ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ అధ్యక్షులు తుదూరు నాగేశ్వరరావు, వారి సోదరుడైన డిగ్రీ కాలేజ్ లెక్చరర్ దత్తాత్రేయ ఇద్దరు పేద విద్యార్థులకు రెండు సైకిళ్లను ప్రధానం చేశారు.. మరియు అదే పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ప్రతి ఒక్క స్టూడెంట్‌కు శివ మల్లన్న టెంపుల్ అధ్యక్షులు మైలారపు మురళీధర్, కంభంపాటి సంతోష్ కుమార్ పెన్నులు ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు అనురాధ బాయి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. శివ మల్లన్న టెంపుల్ అధ్యక్షులు మైలారపు మురళీధర్ పదవ తరగతి లో క్లాసులో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చిన వారికి ,2000,1000 500 నగదు బహుమతులను ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ తుదూరు అమృత్ సాగర్ , ట్రెజరర్ జగదీష్ గ, విద్యా కమిటీ ప్రెసిడెంట్ తుదూరు నాగేశ్వరరావు , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

